# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
తేదీ : జూలై 14, 2017.

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

**కార్పొరేట్ విద్యా సంస్థలకు లబ్ధి చేకూర్చే "ఏపి సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్టు-2017"ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.**

ఈ బిల్లు ద్వారా కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించకపోగా వాటిని మరింత బలోపేతం చేసే ప్రమాదం ఉంది. వీరికి స్థలాలు ఇవ్వడం, బ్యాంకు లోన్ అవకాశాలు కల్పించడం, కొన్ని స్కూళ్ళకు స్వయం ప్రతిపత్తి కల్పించడం ద్వారా ప్రభుత్వమే వీటిని ప్రోత్సహిస్తున్నది. పరోక్షంగా ప్రభుత్వ విద్యా రంగాన్ని ప్రభుత్వమే నిర్వీర్యం చేస్తున్నది. ఫలితంగా చిన్న, మధ్యతరగతి ప్రైవేటు స్కూళ్ళు కూడా మూతపడే ప్రమాదముంది.

ఈ బిల్లు ఫలితంగా కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూలు చేసుకునే ప్రమాదం ఉన్నది. పైగా ఈ చట్టంలో ప్రైవేటు పాఠశాలల నియంత్రణకు నిర్దిష్టమైన నిబంధనలు రూపొందించలేదు. పైగా ప్రతి ఏటా ప్రతి తరగతికి 12% ఫీజులు పెంపునకు సిఫార్సు చేయడం, పాఠశాల విస్తరణ కోసం కూడా ఫీజులు వసూలు చేయవచ్చనే వెసులుబాటు ఇవ్వడం కార్పొరేట్ పాఠశాలల దోపిడీని చట్టబద్ధం చేయడమే. రాష్ట్రంలో ఉన్న 14 వేల ప్రైవేటు పాఠశాలలను నియంత్రించడానికి కేవలం 3 కమిటీలు వేయడం ద్వారా ఆచరణ సాధ్యం గాని సిఫార్సులు ఉన్నాయి.

**ఈ ముసాయిదా చట్టం కార్పొరేట్ పాఠశాలలపై నియంత్రణకు బదులు వాటి దోపిడీని చట్టబద్ధంగా పెంచుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. కార్పొరేట్ పాఠశాలలపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ నియంత్రణ ఉండేందుకు వీలుగా మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలతో సమగ్రంగా చర్చించాలని సిపియం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి